ఉక్రేనియన్ జానపద గాథలు - 4

# ఎగిరే ఓడ



ఉక్రేనియన్ జానపద గాథలు - 4

# ఎగిరే ఓడ

అనువాదం : ఆర్వీయార్

మంచి పుస్తకం

Ukrainian Folk Tales

**ఉక్రేనియన్ జానపద గాథలు - 4**

**ఎగిరే ఓడ**


అనువాదం : ఆర్వీయార్

బొమ్మలు : వి. గొర్‌దియ్‌చుక్

"రాదుగ" ప్రచురణాలయం ద్వారా 1988లో సోవియట్ యూనియన్‌లో ముద్రింపబడింది

ప్రచురణ : సెప్టెంబరు, 2011

ప్రతుల సంఖ్య : 3000

వెల : రూ. 27/-

ISBN : 978-93-80153-59-9

ప్రచురణ, ప్రతులకు :

**మంచి పుస్తకం**

12-13-439, వీధి నెం. 1

తార్నాక, సికింద్రాబాదు - 500 017

ఫోన్ : 94907 46614.

email : info@manchipustakam.in

website : www.manchipustakam.in

ముద్రణ :

చరిత ఇంప్రెషన్స్

1-9-1126/బి, అజామాబాద్,

హైదరాబాదు - 500 020.

ఫోన్ : 040 - 2767 8411

# కథా క్రమం

ముందు మాట

1. ఎగిరే ఓడ ..... 05
2. దొర్లే బఠానీ గింజ ..... 16
3. మహిమ ఉన్న గుడ్డు ..... 30

అద్భుత లోకం గురించీ, ఆ లోకంలోని వీరుల గురించీ చెప్పే కమనీయ జానపద గాథలు ఒక తరాన్నించీ ఇంకో తరానికి ఏనాటినుంచో అందుతూనే ఉన్నాయి. లోకుల యుక్తి, చమత్కారం, హాస్యం తొణికిసలాడే గాథలు ఇవి. చాలా కాలం అవి మౌఖికంగానే ఉండిపోయాయి. శ్రోతలకి వాటిని వినిపించేవారు. అందుకనే వాటికి గాథలని పేరు వచ్చింది.

ఉక్రేనియన్ జానపద గాథలు అపారంగా ఉన్నాయి. పాతకాలం నాటి వీరుల్నీ, సంఘటనల్నీ ఈ గాథల్లో అడుగు అడుగునా మనం చూస్తాం. సామాన్య ప్రజలలో ధైర్యం ఉన్న మనుషులూ, ఉల్లాసం కలిగించే సాహసకృత్యాలు, చలాకీగా ఉండే జంతువులూ, పక్షులు పాఠకులకి సంతోషం కలిగిస్తాయి.

ప్రకృతి గురించీ, పెంపుడు జంతువుల గురించీ, అడవి జంతువుల గురించీ, పక్షుల గురించీ ప్రాథమిక జ్ఞానాన్ని జానపద గాథలు పిల్లలకి అందిస్తాయి.

# ఎగిరే ఓడ

పూర్వం ఒకప్పుడు ఒక ముసలి దంపతులు ఉండేవాళ్లు. వాళ్లకి ముగ్గురు కొడుకులు. వాళ్లల్లో ఇద్దరు తెలివైన వాళ్లు. మూడోవాడు తెలివిలేని వాడు. తల్లికీ, తండ్రికీ తెలివైన కొడుకుల పట్ల మక్కువ ఉండేది. తల్లి వాళ్లకి ప్రతి ఆదివారం తొడుక్కోడానికి మెరిసిపోయే తెల్లని చొక్కాలు ఇచ్చేది. కాని తెలివితక్కువ కొడుకుని మాత్రం ఎప్పుడూ తిడుతూ ఉండేది. వాడు పొయ్యి తీనెమీద  పగలూ, రాత్రీ అలా పడుకునే ఉండేవాడు. మురికిఓడుతూ ఉండే చొక్కా తప్ప ఇంకేమీ వాడి వంటి మీద ఉండేది కాదు. అన్నం పెట్టడం మరిచిపోతే అలానే పస్తు ఉండేవాడు.

ఒక రోజు చక్రవర్తి పెద్ద విందు ఏర్పాటు చేస్తున్న వార్త వాళ్ల చెవినపడింది. గాలిలో ఎగిరే ఓడని తయారు చేసి, దానిమీద రాజ భవనానికి వచ్చిన వాళ్లకి తన కూతురుని ఇచ్చి పెళ్లి చేస్తాను అని చక్రవర్తి ప్రకటించాడు.

తెలివైన అన్నదమ్ములిద్దరూ ఏం చెయ్యాలా అని ఆలోచించారు.

"మనం ఆ విందుకి వెళ్లాలి. ఏమో ఏ పుట్టలో ఏ పాముందో! అదృష్ట దేవత మనల్ని వరించవచ్చునేమో," అని అనుకున్నారు. తల్లిదండ్రులకి ఆ విషయం చెప్పారు.

"మమ్మల్ని ఆ విందుకు వెళ్లనీయండి. ఇప్పుడున్న దానికంటే ఏం చెడిపోం. ఏమో అక్కడ అదృష్టం కలిసి రావచ్చు," అన్నారు.

వద్దని తల్లీ, తండ్రీ చెప్పి చూశారు. కాని వాళ్లు వినలేదు.

"మేం వెళ్లి తీరతాం నూరు ఆరైనా, ఆరు నూరైనా, అంతే. మాక్కావల్సిందల్లా మీ ఆశీర్వాదం," అన్నారు.

ఇక చేసేదేమీ లేక తల్లీ, తండ్రీ వాళ్లని ఆశీర్వదించారు. తల్లి వాళ్లకి కొన్ని రొట్టెలని, వేయించిన మాంసాన్ని, ఒక కూజా ఉక్రేనియన్ ఓద్కానీ ఇచ్చింది. అవి తీసుకుని వాళ్లు గుర్రాలను ఎక్కి వెళ్లిపోయారు.

తెలివితక్కువ వాడు పొయ్యి తీనెమీద కూర్చున్నాడు కదా మరి, వాడూ తల్లిని పిలిచాడు.

“వాళ్లు వెళ్లిన చోటికే నేనూ వెళతాను,” అన్నాడు.

వాడి మాటలు విని మొదట తల్లీ, తండ్రీ నవ్వుకున్నారు. తర్వాత తిట్టడం మొదలుపెట్టారు. కాని వాడు ససేమిరా వినలేదు. దాంతో వాళ్లు వాడిని మానిపించే ప్రయత్నం వదులుకున్నారు.

తల్లి వాడికి ఒక కూజా మంచినీళ్లూ, మాడిపోయిన నల్ల రొట్టెముక్కా ఇచ్చింది.

“సరే వెళ్లు, ఇక మళ్లీ వెనక్కి రాకు. ఎవరన్నా అడిగినా నువ్వు మా అబ్బాయివని చెప్పకు,” అని సాగనంపింది తల్లి.

తెలివితక్కువ వాడు అలా వెళ్లగా వెళ్లగా వాడికి ఒక ముసలతను ఎదురయ్యాడు. అతని గడ్డం తెల్లగా నెరిసిపోయింది, బారుగా ఛాతీ కిందకంటా పడుతోంది.

“నమస్కారం, తాతా,” అన్నాడు తెలివితక్కువ వాడు.

“చిరంజీవి!” అని ముసలతను ఆశీర్వదించాడు.

“ఎక్కడికి వెళుతున్నావ్, తాతా?”

“నేనొక పరోపకారి పాపన్నని. ఎవరు కష్టాల్లో ఉంటే వాళ్లని ఆదుకుంటూ తిరుగుతాను. నువ్వెక్కడికి వెళుతున్నావ్?”

“రాజ భవనానికి, చక్రవర్తిగారు ఇచ్చే విందుకి.”

“గాలిలో ఎగిరే ఓడని తయారు చెయ్యగలవా నువ్వు?”

“ఉహుఁ, చెయ్యలేను.”

“ఇక వెళ్లేం లాభం అయితే?”

“ఏమో ఏం చెప్పగలం? ఇంతకంటే చెడిపోం కదా, కాలం కలిసొస్తే అదృష్టదేవత వరిస్తుందేమో,” అన్నాడు వాడు.

“కూర్చో. కొంచెం విశ్రమించి, ఏదన్నా తిందాం. నీ మూటలో ఏముందేమిటి?”

“ఇంత రొట్టెముక్క తప్ప ఏమీ లేదు, తాతా. అది కూడా మాడిపోయింది. నువ్వు నోట్లో పెట్టుకోలేవు,” అన్నాడు వాడు.

“ఫరవా లేదులే, దాన్నే తియ్యి.”

తెలివితక్కువ వాడు మూట అందుకుని చూసేప్పటికి ఆ నల్ల రొట్టె మంచి రొట్టెగా మారిపోయి ఉంది. గొప్ప వాళ్లే అలాంటి రొట్టెని తింటూ ఉంటారు.

“కొంచెం చుక్క లేకుండా ఏం తింటాం? నీ దగ్గర ఓద్కా ఏం లేదా?” అని ముసలతను అడిగాడు.

“నా మొహానికి అంత ఇదా! ఒక కూజా నీళ్లున్నాయి.”

"పోనీలే, అదే తియ్యి."

తెలివితక్కువ వాడు కూజా తీశాడు. ఒక గుక్క నోట్లో పోసుకున్నాడు. చిత్రం! నీళ్లు ఓద్కాలా మారిపోయాయి.

"ఇప్పుడు ఏమంటావ్?" అని ముసలతను అడిగాడు.

వాళ్లు వేసుకున్న కోటును నేలమీద పరిచి భోజనానికి కూర్చున్నారు. సుష్టుగా తిన్నారు. భోజనం పెట్టినందుకు సంతోషంగా ఉందని ముసలతను తెలివితక్కువ వాడితో అన్నాడు.

"చూడు బాబూ, అడవిలోకి వెళ్లి, ఒక చెట్టు ఎక్కి కూర్చొని గొడ్డలితో నరుకు. నేలమీద పడు. ఎవరన్నా వచ్చి లేపేదాకా అలానే ఉండిపో. అప్పటికి ఎగిరే ఓడ తయారవుతుంది. నువ్వు ఆ ఓడ ఎక్కి నీ ఇష్టం వచ్చిన చోటుకి ఎగిరివెళ్లు. కాని గుర్తుంచుకో, దారిలో కలిసిన వాళ్లందరినీ ఎక్కించుకోవాలి సుమా," అని చెప్పాడు.

తెలివితక్కువ వాడు ముసలతనికి కృతజ్ఞతలు చెప్పాడు. ఇద్దరూ ఒకరి దగ్గర మరొకరు సెలవు తీసుకుని వెళ్లిపోయారు. ముసలతను అదే దారిలో వెళ్లిపోయాడు. తెలివితక్కువ వాడు అడవిలోకి వెళ్లేదారి పట్టాడు.

అడవిలోకి వెళ్లి ఒక చెట్టు ఎక్కి గొడ్డలితో నరికాడు. తరవాత నేలమీద పడి నిద్రపోయాడు.

కొంత కాలం గడిచింది. ఎవరో తనని లేపుతున్నట్టు వాడికి అనిపించింది.

"లే, లే, అదృష్ట దేవత నిన్ను వరించబోతోంది," అని ఏదో కంఠం పిలిచింది.

తెలివితక్కువ వాడు ఒక్క ఉదుటున లేచి కళ్లు తెరిచాడు. చిత్రం! ఎదరుగా ఒక బంగారు ఓడ ఉంది. దాని తెరచాప కొయ్యలు వెండివి. తెరచాపలు పట్టువి. అవి గాలి తరంగాలలో అలల్లా ఊగుతున్నాయి. ఆ ఓడ యాత్రకి సర్వసన్నద్ధంగా ఉన్నట్టు కనిపించింది.

తెలివితక్కువ వాడు ఆ ఓడ ఎక్కాడు. అది నేలమీదనుంచి పైకి లేచి గాలిలో తేలింది. మేఘాలకి దిగువలోనే ఎగిరింది. వాడు చుట్టూతా చూశాడు కాని అంతా వాడి దృష్టికి ఆనలేదు.

అలా ఓడలో వెళుతూ ఉండగా ఒక మనిషి కలిశాడు. ఆ మనిషి తన చెవిని నేలకి ఆనించి ఏదో వింటున్నాడు.

"ఏమయ్యోయ్! కొత్తాయనా," అని తెలివితక్కువ వాడు పిలిచాడు.

"ఆఁ, ఏం?"

"ఏం చేస్తున్నావేమిటి?"

"చక్రవర్తిగారి విందుకి వచ్చే వాళ్లు పోగయ్యారో లేదో వింటున్నాను."

"నువ్వక్కడికి వెళుతున్నావా ఏమిటి?"



**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=399**